GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 33 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శనివారం 05-10-2024 | పేజీలు : 3

శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన చంద్రబాబు దంపతులు

టీ మీడియా, అక్టోబర్ 4,తిరుమల: కలియుగ దైవం శ్రీవెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభమైనాయి. తిరుమల శ్రీవారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పట్టు వస్త్రాలు సమర్పించారు. అంతకు ముందు వరిపట్టం చుట్టుకుని పట్టువస్త్రాలు తీసుకుని ఆలయానికి వెళ్లారు. తన సతీమణి నారా భువనేశ్వరితో కలిసి తొలుత బేడి ఆంజనేయస్వామిని ఆయన దర్శించుకున్నారు.కాగా, ముఖ్యమంత్రి చంద్రబాబు ఈరోజు రాత్రి తిరుమలలోనే బస చేయనున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు తిరుమల పర్యటన నేపథ్యంలో జిల్లా పోలీసలు కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు.

స్థానిక పోరుకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలి

త్వరలోనే స్థానిక ఎన్నికలు

- 90శాతం సీట్లు సాధించాలి
- పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

టి మీడియా, సెప్టెంబర్ 4,బిక్కనూర్ : త్వరలో జరగనున్న స్థానిక పోరుకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. శుక్రవారం హైదరాబాద్ నుండి ఆయన సొంత జిల్లా అయిన నిజామాబాద్ కు వెళుతుండగా బిక్కనూరు మండల కేంద్రంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున టోల్ ప్లాజావద్ద స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అతి త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నట్లు చెప్పారు. 90శాతం సీట్లు సాధించే లక్ష్యంగా పార్టీ శ్రేణులు ముందుకు పోవాలని సూచించారు. పార్టీకి కార్యకర్తలే బలమన్నారు. భవిష్యత్తులో రాహుల్ గాంధీ దేశ ప్రధాని అవుతారని ఆయన చెప్పారు. ప్రభుత్వ పథకాలను ఇంటింటికీ అందే విధంగా ప్రచారం చేయాలని చెప్పారు.పార్టీలో కష్టపడి పనిచేసే వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. పార్టీ శ్రేణులు సిద్ధమై విజయం దిశగా ముందడుగు వేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక ప్రతిపక్షాలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నాయని ఆరోపించారు. వారి ఆరోపణలను పార్టీ శ్రేణులు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేస్తుందని గుర్తు చేశారు. రుణమాఫీ విషయంలో కొన్ని సాంకేతిక లోపాలు ఏర్పడినట్లు చెప్పారు. రెండు లక్షల లోపు ప్రతి రైతుకు రుణమాఫీ చేయడం జరుగుతుందన్నారు. ఈ విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇందుకోసం పార్టీ శ్రేణులు కష్టపడి పనిచేయాలని చెప్పారు.అనంతరం బీసీ సంక్షేమ శాఖ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ%% ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా అభివృద్ధి ముందుకు సాగుతుందని చెప్పారు. త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లు నిరుపేదలకు మంజూరు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమానికి ఎన్నో పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని గుర్తు చేశారు. వాటిని ఓరువలేక ప్రతిపక్షాలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ కార్యకర్తలు కష్టపడి పని చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు. అభివృద్ధి సంక్షేమంతో పాటు పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకు పోవడం జరుగుతుందని చెప్పారు.ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ. ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను ప్రజలు నమ్మవద్దని చెప్పారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడం జరుగుతుందన్నారు. రుణమాఫీ విషయంలో ఏ ఒక రైతుకు అన్యాయం జరగదని చెప్పారు. రెండు లక్షల లోపు ప్రతి రైతుకు రుణమాఫీ చేయడం జరుగుతుందని తెలిపారు. రెండు లక్షల పైన ఉన్న రైతుల విషయంలో త్వరలోనే తగు నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. అప్పటివరకు ఇలాంటి రుణాలు చెల్లించవద్దని ఆయన చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ మాట్లాడుతూ%% గత ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. ప్రభుత్వ ఆస్తులను అమ్ముకొని లక్షల కోట్లు సొమ్ము చేసుకున్నారని చెప్పారు. పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. కామారెడ్డి నియోజకవర్గానికి కాలేశ్వరం ద్వారా సాగునీరు అందించేందుకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం వారిని పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున శాలువాలతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ విప్ యూసుఫ్ పల్లి, పీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఇలియాస్, ఉపాధ్యక్షులు చంద్రకాంత్ రెడ్డి, జిల్లా ఎన్నారై సెల్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమ్ రెడ్డి, డీసీసీబీ మాజీ చైర్మన్ ఎడ్ల రాజిరెడ్డి, కామారెడ్డి పట్టణ అధ్యక్షులు పండ్ల రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్, సుదర్శన్ వివిధ గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పేదల ప్రాణాలే పెట్టుబడి
కల్తీ కల్లుతో అక్రమార్జన

నిర్మల్ కేంద్రంగా మత్తు రసాయనాల రవాణా

టీ మీడియా ,అక్టోబర్ 4, నిర్మల్ : పండగ జరుగుతున్న రోజులు. మామూళ్ల రోజులకంటే కల్లు విక్రయాలు ఐదు రెట్లు పెరిగే అవకాశం ఉంది. తెలంగాణలో కల్లు కొరతగా ఉండడం%% పండగ రోజుల్లో నాణ్యత చూడకుండా తాగేవారు అధికంగా ఉంటారన్న నమ్మకం.. ఈ రెండింటిని ఆసరాగా చేసుకుని రసాయనాలతో కల్లు, సారా తయారీకి కొందరు సిద్ధపడుతున్నారు. అలాంటి వారికి నిషేధిత మత్తు రసాయనాలు సరఫరా చేసేందుకు నిర్మల్ పట్టణం వేదిక అయింది. ఈ రసాయనాలతో తయారు చేసిన కల్లు తాగితే ప్రాణాలు హరించుకుపోతాయి. అయినా పేదల ప్రాణాలు పణ్ణంగా పెట్టి అక్రమార్జనకు కొందరు సిద్ధపడుతున్నారు. అయితే సమాచారం అందుకున్న వెంటనే రాష్ట్ర ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టర్ కమలాసింగ్ ఆఘమేఘాలపై దాడులు నిర్వహించేందుకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఒక్క నిర్మల్‌లోనే రూ.43 లక్షల విలువైన మత్తు పదార్థాలు ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని విచారిస్తే ఇంకా ఎంత నిల్వలు ఉన్నాయో బయటపడతాయి.

ఆంధ్రప్రభ స్మార్ట్, నిర్మల్ పట్టుబడిందిలా

రాష్ట్ర ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టర్ కమలాసింగ్ ఆదేశాల మేరకు నిర్మల్ జిల్లా కేంద్రంలో హైదరాబాద్ ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ సూపరింటిండెంట్ ప్రదీప్ ఆధ్వరంలో సిబ్బంది గురువారం మెరుపుదాడులు చేశారు. నిర్మల్ పట్టణంలోని ద్వారకా నగర్ కాలనీలో గాల గంధం శ్రీనివాస్ గౌడ్ ఇంట్లో నిల్వ ఉంచి 3.3 కిలోల అల్పాజోలం ను స్వాదీనం చేసుకున్నారు. ఆయన్ని విచారించగా శాంతినగర్ కాలనీలోని ఓ ఇంట్లో 26 బస్తాలలో నిల్వ చేసిన 728 కిలోల విలువ చేసే క్లోరో హైడ్రేడ్ పట్టుబడింది.

మహారాష్ట్ర, రాజస్థాన్ నుంచి దిగుమతి

మహారాష్ట్ర సోలాపూర్ లో శ్రీనివాస్ అనే వ్యక్తి నుంచి క్లోరో హైడ్రేడ్, రాజస్థాన్ లోని రూప్ సింగ్ నుంచి అల్పాజోలం కొనుగోలు చేసినట్లు ఎక్స్‌జ్ పోలీసుల విచారణలో తేలింది. ఈ సందర్భంగా సూపరింటిండెంట్ ప్రదీప్ రావు మాట్లాడుతూ.. స్వాధీనం చేసుకున్న సామాగ్రి విలువ రూ.43 లక్షలు ఉంటుందని చెప్పారు. శ్రీనివాస్ గౌడ్ పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. గతంలో నిందితుడు శ్రీనివాస్ గౌడ్‌పై ఏడు కేసులు, పీడీ యాక్టు కేసు ఉందని చెప్పారు. ముగ్గురిపై కేసు నమోదు చేశామని, ఒకరిని అరెస్టు చేశామని, మరో ఇద్దరిని అరెస్టు చేయాల్సి ఉందని తెలిపారు.

కల్లులో కల్తీ కోసమే దిగుమతి

దసరా నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా కల్లుకు డిమాండ్ పెరుగుతోంది. అయితే కల్లు ఉత్పత్తి కూడా తగ్గిపోవడంతో కల్తీ కల్లు విక్రయించడానికి అక్రమ వ్యాపారులు సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో మహారాష్ట్ర, రాజస్థాన్ నుంచి రసాయనాలు నిర్మల్‌కు చెందిన శ్రీనివాస్ గౌడ్ నిల్వ చేసుకున్నారు.

కల్లు తయారీకి

పది గ్రాముల అల్పోజోలంతో వంద పెట్టెల కల్తీ కల్లు తయారు చేయచ్చు. సాధారణ కల్లు కంటే మత్తు కూడా అధికంగా ఇస్తుంది. అందుకే ఈ కల్లు తాగిన వారు ఇలాంటి కల్లు కోసం అలవాటు పడిపోతారు. ఈ రసాయనం వినియోగించడం వల్ల కొద్ది నెలలకే కాలేయం దెబ్బతింటుంది. తద్వారా ఈ కల్లు తాగిని పది నెలలోనే ప్రాణాలు పోయే అవకాశం ఉంటుంది. అలాగే అల్పోజోలం, క్లోరో హైడ్రేడ్‌తో సారా కూడా తయారు చేయొచ్చు. అల్పోజోలం కిలో ధర రూ.పది లక్షలపైనే ఉంటుంది. కిలో అల్పోజోలంతో ఎంత కల్లు తయారు చేయొచ్చో ఊహించుకోవచ్చు.

నిందితుడిపై ఎనిమిది కేసులు

ప్రభుత్వం నిషేధించిన ఆల్పోజోలం, క్లోరో హైడ్రేడ్‌లను రాజస్థాన్, సోలార్ నుంచి తక్కువ ధరలకు తెచ్చి వివిధ ప్రాంతాల్లో వారికి అమ్మకాలు చేస్తున్నారంటే శ్రీనివాస్ గౌడ్ వెనుక సూత్రదారులు ఎందరో ఉండి ఉంటారని పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నిందితుడు శ్రీనివాస్ గౌడ్‌పై 2016 నుంచి 2024 వరకు వివిధ ప్రాంతాల్లో ఎనిమిది కేసులు నమోదు చేశారు. చివరకు పీడీ యాక్ట్ కూడ పెట్టారు. అయినా అక్రమ వ్యాపారాన్ని వదులుకోలేదు.

కాల్పుల మోతతో దద్దరిల్లిన
దండకారణ్యం
30మంది మావోయిస్టుల హతం

టీ మీడియా, అక్టోబర్ 4,అబూజ్ మాఢ్ : ఛత్తీస్‌గఢ్‌లో మరో భారీ ఎన్ కౌంటర్ జరిగింది. పోలీసుల ఎదురుకాల్పుల్లో 30 మంది మావోయిస్టులు మృతి చెందారు. దంతెవాడ-నారాయణపూర్ సరిహద్దులోని అబూజ్ మాఢ్ అటవీప్రాంతంలో ఈ ఎన్ కౌంటర్ జరిగినట్లు సమాచారం. ఘటనా స్థలంలో భారీగా ఆటోమేటిక్ ఆయుధాలను భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయి. కాగా, మధ్యాహ్నం ఒంటిగంటకు ప్రారంభమైన కాల్పులు సాయంత్రం వరకు కొనసాగిన్నట్టు తెలుస్తోంది. కేంద్ర బలగాలు, చత్తీస్‌గఢ్ పోలీసులతో కూడిన సంయుక్త కార్యాచరణ బృందం ఈ కాల్పుల్లో పాల్గొందిఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ డివిజన్‌లో మావోయిస్టులపై సైనికుల యాంటీ నక్సల్ ఆపరేషన్ నిరంతరం కొనసాగుతోంది. ఇందులో భాగంగా శుక్రవారం(అక్టోబర్ 4) నారాయణపూర్, బీజాపూర్ పోలీసులు నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్‌లో భారీ విజయం సాధించారు. ఈ భారీ ఎన్‌కౌంటర్‌లో 30 మంది మావోయిస్టులను సైనికులు హతమార్చారు.ఘటనా స్థలం నుంచి సైనికులు ఎకె 47, వంటి ఆటోమేటిక్ ఆయుధాలను, పెద్ద మొత్తంలో పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఎన్‌కౌంటర్‌లో సైనికులెవరూ మరణించినట్లు సమాచారం లేదు. పెద్ద సంఖ్యలో మావోయిస్టులు ఉన్నట్లు సమాచారం అందడంతో, స్థానిక పోలీసు బలగాలు, డిఆర్‌జి, పారామిలటరీ బలగాలు సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించి నక్సలైట్ల స్థావరంపై దాడి చేసి 30 మంది నక్సలైట్లను హతమార్చినట్లు చెబుతున్నారు.మరణించిన మావోయిస్టుల మృతదేహాలతో శనివారం నారాయణపూర్ ప్రధాన కార్యాలయానికి భద్రతా దళాలు చేరుకుంటారని, అక్కడ గత 8 నెలల్లో 165 మంది నక్సలైట్లు వేర్వేరు ఎన్‌కౌంటర్లలో హతమయ్యారని స్థానిక పోలీసులు చెప్పారు. నారాయణపూర్, దంతేవాడ జిల్లాల సరిహద్దులో నక్సలైట్లు ఉన్నారని సమాచారం అందడంతో భద్రతా బలగాలను నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్ కోసం పంపినట్లు పోలీసు అధికారులు తెలిపారు. ఇప్పటి వరకు 30 మంది మావోయిస్టులు హతమయ్యారని, వారి సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. ఘటనా స్థలం నుంచి భారీ సంఖ్యలో ఆటోమేటిక్ ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఎన్‌కౌంటర్ కొనసాగుతోంది. ఇరువైపులా కాల్పులు కొనసాగుతున్నాయి. ఈ విషయాన్ని దంతెవాడ ఎస్పీ గౌరవ్ రాయ్ ధృవీకరించారు.మావోయిస్టుల ఉనికి గురించి సమాచారం ఉన్న ప్రదేశానికి భద్రతా దళాలు మధ్యాహ్నం ఒంటి గంటకు చేరుకున్నప్పుడు, మావోయిస్టులు కాల్పులు ప్రారంభించారని దంతెవాడ ఎస్పీ చెప్పారు. ఘటన అనంతరం భద్రతా బలగాలు కూడా ఎదురు కాల్పులు జరిపాయని పోలీసు అధికారులు తెలిపారు. నారాయణపూర్, దంతేవాడ జిల్లాలకు చెందిన ఉమ్మడి బలగాలకు, నక్సలైట్లకు మధ్య ఎన్‌కౌంటర్ కొనసాగుతోందని చెప్పారు. ఆ ప్రాంతంలో అడపాదడపా కాల్పులు జరుగుతున్నాయి.ఎన్‌కౌంటర్‌లో భద్రతా దళాలంతా సురక్షితంగా ఉన్నట్లు సమాచారం అందిందని అధికారులు తెలిపారు. దీనికి సంబంధించి మరింత సమాచారం ఆరా తీస్తున్నారు. బస్తర్ ప్రాంతంలోని సుక్మా జిల్లాలో గురువారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో భద్రతా దళాలు మావోయిస్టుల తాత్కాలిక శిబిరాన్ని కూల్చివేసి, భారీ మొత్తంలో పేలుడు పదార్థాలు, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నాయి.

రైతుల కోసం శ్రమిస్తున్న సీఎం

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

టీ మీడియా, అక్టోబర్ 4,కామారెడ్డి : మా ప్రభుత్వం రైతు రాజ్యమని, రైతుల కోసం సీఎం రేవంత్? రెడ్డి కష్టపడుతున్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం కామారెడ్డి జిల్లాలో వ్యవసాయశాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీర్?ఎస్? ప్రభుత్వం రైతుల గురించి పట్టించుకోకుండా ఇప్పుడు రుణామాఫీ గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. రైతన్నల ఆదరణతో కాంగ్రెస్? అధికారంలోకి వచ్చిందన్న ఆయన%% ఎన్ని ఇబ్బందులు వచ్చినా.. రుణమాఫీ%% రైతు భరోసా.. రైతు బీమాను అమలు చేస్తామన్నారు. రెండు లక్షల వరకు లోన్? ఉన్న ప్రతి రైతుకు రుణమాఫీ చేస్తామన్నారు. సంక్షేమ పథకాలను అమలు పరుస్తూ.. అర్హులందరికి ఇస్తామని చెప్పారు.

రుణ మాఫీ ఆందోళన వద్దు

రుణ మాఫీ విషయంలో ఎవరూ ఆందోళన చెంద వద్దని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. కేవలం తెలంగాణలో కోటి 45 లక్షల టన్నుల వరిధాన్యాన్ని పండిస్తున్నారని.. ప్రతి రైతును ఆదుకొనేందుకు సీఎం రేవంత్ రెడ్డి కష్టపడుతున్నారన్నారు. ప్రస్తుత సీజన్? లో ఎక్కువుగా సన్నధాన్యాన్ని పండించారని.. అదనంగా రూ. 500 ఇచ్చి సన్నధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని చెప్పారు.

ఘోర రోడ్డు ప్రమాదం

3లో..

10 మంది కూలీలు మృతి
ముగ్గురి పరిస్థితి విషమం

నక్సలైట్ పెరుతో 50 లక్షలు డిమాండ్

- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్
- మొబైల్ ఫోను, 6వేలు స్వాధీనం

టీ మీడియా, అక్టోబర్ 4, వనపర్తి బ్యూరో:

దురాశ దుఃఖానికి చేటు అన్నట్లు కష్టపడకుండా ధనవంతులుగా మారాలనే దుర్బుద్ధితో నక్సలైట్ అవతారమెత్తి అమాయకులను బెదిరించి పోలీసులకు పట్టుబడిన సంఘటన వనపర్తి జిల్లాలో జరిగింది. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ రావుల. గిరిధర్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి సంఘటనకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా, కోనరావుపేట మండలం, మామిరెడ్డిపల్లి గ్రామనికి చెందిన తిప్పిరెడ్డి సుదర్శన్ రెడ్డి అలియాస్ ప్రమోద్ రెడ్డి అనే వ్యక్తి మాజీ నక్సలైట్ గా చెప్పుకొని సోలిపూర్ గ్రామానికి చెందిన తేనేటి శేఖర్ రెడ్డికి ఫోన్ చేసి రైస్ మిల్లు అసోసియేషన్ నుండి 50 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. నేను మాజీ నక్సలైట్ నని చెప్పి అడిగిన డబ్బులు వెంటనే ఇవ్వకుంటే మిమ్మల్ని చంపుతానని చెప్పి బెదిరించాడు. తేనేటి శేఖర్ రెడ్డి ఫిర్యాదు మేరకు ఘనపూర్ పోలీసులు కేసు నమోదు చేసి సుదర్శన్ రెడ్డి అనే వ్యక్తిని సాంకేతిక సహాయం, కేసు పరిశోధనలో భాగంగా నమ్మదగిన సమాచారం మేరకు నిందితుడి కోసం గాలిస్తుండగా ఖిల్లాఘణపురం బస్టాండ్ పరిసర ప్రాంతంలో అనుమానాస్పదంగా సంచరిస్తుండగా నిందితుడిని ఖిల్లాఘనపూర్ పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించారు. పోలీసు విచారణలో నిందితుడు తను చేసిన నేరం ఒప్పుకున్నాడు . గతంలో సుదర్శన్ రెడ్డి ఆత్మరక్షణ మేరకు గన్ లైసెన్స్ తీసుకొని అక్కడ నుండి హైదరాబాదులోని ముషీరాబాద్ 2000 సంవత్సరంలో వచ్చి చార్మినార్లో వెపన్ 3.2 రివాల్వర్ జర్మనీ కంపెనీకి చెందిన దానిని కొన్నాడు. ఇక్కడ ఒక సంవత్సరం నుండి హబ్బిగూడలో అపార్ట్మెంట్లో తన కుటుంబంతో కలిసి నివాసం ఉంటున్నాడు. ఆ డబ్బుతో రియల్ ఎస్టేట్ రంగంలో కన్స్ట్రక్షన్స్ వర్క్ ప్రారంభించాడు. 2015 నుంచి అతనికి వ్యాపారంలో అప్పులు కావడంతో ఎలాగైనా ఆర్థికంగా ఎదగాలని చేసిన అప్పులను తీర్చాలనే ఉద్దేశంతో తన దగ్గర ఉన్న రివాల్వర్ చూపించి బెదిరించి 15 లక్షల ఇవ్వాలని పెద్దపల్లిలోని ఒక రైసుమిల్ ఓనర్ను బెదిరించి డబ్బులు తీసుకున్నాడు. ఆ తర్వాత అదే విధంగా మరి కొందరిని బెదిరించి ఎక్కువ డబ్బులు సంపాదించడంతో సుల్తానాబాద్, కరీంనగర్, సుబేదారి, మిర్యాలగూడ, వంటి ఏరియాలలో కూడా కొంతమందిని డబ్బులు ఇవ్వాలని బెదిరించినాడు. ఆ ఏరియాలకు సంబంధించిన పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు కావడంతో అరెస్టయ్యి జైలు పాలయ్యాడు. ఇలాంటి చర్యలకు ఎవరైనా పాలు పడితే అలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. ఈ కేసును తొందరగా చేదించిన కొత్తకోట సీఐ ,రాంబాబు, ఖిలా ఘనపూర్ ఎస్సై, సురేష్ పోలీస్ కానిస్టేబుళ్లు, లింగం రాజులను జిల్లా ఎస్పీ అభినందించారు.

వ్యభిచార రాకెట్‌లో కూతురు అరెస్టైనట్లు ఫేక్ కాల్

- గుండెపోటుతో టీచర్ మృతి

టీ మీడియా ,అక్టోబర్ 4, లక్నో, అక్టోబర్ 4:



ఆమె ఓ సాధారణ మధ్యతరగతి గృహిణి. బడిలో పాఠాలు చెబుతూ కుటుంబాన్ని పోషించుకుంటుంది. స్కూల్లో ఉండగా పోలీస్ పేరుతో ఒక వ్యక్తి టీచర్‌కి వాట్సాప్ కాల్ చేశాడు. ఆమె కుమార్తె వ్యభిచార రాకెట్‌లో పట్టుబడి అరెస్ట్ అయ్యిందని, వీడియోలు లీక్ చేయకుండా ఉండేందుకు రూ.లక్ష ఇవ్వాలనేది సరదు ఫోన్ కాల్‌లోని వ్యక్తి చెప్పిన సారాంశం. దీంతో ఒక్కసారిగా ఆందోళనకు గురైనా సదరు టీచర్ గుండెపోటుతో కుప్పకూలి మరణించింది. ఈ దారుణ ఘటన ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రాలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రాలోని ఓ స్కూల్‌ల్లో టీచర్‌గా పని చేస్తున్న మల్తీ వర్మకు సెప్టెంబర్ 30న వాట్సాప్ కాల్ వచ్చింది. ఫోన్ చేసిన వ్యక్తి తాను పోలీస్‌నని తెలిపాడు. ఆమె కుమార్తె వ్యభిచార రాకెట్‌లో పట్టుబడి అరెస్ట్ అయ్యిందని చెప్పాడు. ఆమె కుమార్తె అసభ్య వీడియోలను లీక్ చేయకుండా ఉండాలంటే రూ.లక్ష అప్పటికప్పుడే ఆన్‌లైన్‌లో పంపించాలని బెదిరించాడు. దీంతో తీవ్ర ఆందోళన చెందిన మహిళా టీచర్ వెంటనే తన కుమారుడు దివ్యాన్షకు ఫోన్ చేసి ఈ విషయం తెలిపింది. కుమార్తెను ఈ కేసు నుంచి కాపాడుకునేందుకు ఆ వ్యక్తికి లక్ష ట్రాన్స్‌ఫర్ చేయాలని చెప్పింది. అయితే ఆమె తనకు వచ్చిన ఫోన్ కాల్ నంబర్ చెప్పమని అడగ్గా.. దానికి 92ం ప్రిఫిక్స్ ఉన్నట్లు గమనించాడు. పాకిస్థాన్ నుంచి వచ్చిన ఆ వాట్సాప్ కాల్ ఫేక్ అని, కంగారు పడవల్సిన అవసరం లేదని తల్లికి ఫోన్‌లో చెప్పాడు. అనంతరం తన సోదరికి ఫోన్ చేయగా తాను కాలేజీలో ఉన్నట్లు చెప్పింది. అయినప్పటికీ ఆమెలో భయం మాత్రం అంతకంత పెరగసాగింది. ఈ క్రమంలో సాయంత్రం 4 గంటల సమయంలో ఆమె స్కూల్ నుంచి ఇంటికి వచ్చిన వెంటనే గుండెపోటుతో కుప్పకూలి పోయింది. వెంటనే కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించగా అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదానం

- నేస్తం ఫౌండేషన్ అధ్యక్షులు నరేష్ యాదవ్

టీ మీడియా, అక్టోబర్ 4, వనపర్తి బ్యూరో:

మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా నేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నాగవరం గ్రామంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిభిరంలో యువకులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని, రక్తదానం చేశారు. దాదాపు 60యునిట్ల రక్త నిల్వాలు సేకరించము అని నేస్తం ఫౌండేషన్ అధ్యక్షులు నరేష్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఇసుక దోపిడీకి అడ్డుకట్ట..

- గ్రామస్తుల వ్యతిరేకతతో వెనుతిరిగిన టిప్పర్లు..
- ఎమ్మెల్యే పేరు చెప్పి యధేచ్ఛగా తరలింపు

టి మీడియా, సెప్టెంబర్ 4,శ్రీ సత్యసాయి బ్యూరో:

శ్రీ సత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గం నంబులపూలకుంట మండలం మర్రికొమ్మదిన్నె పంచాయతీలోని యర్రవంకలోళ్లపల్లి సమీపంలో ఉన్న లక్షలు విలువచేసే ఇసుక దంపు నుండి అక్రమంగా ఇసుక తరలించడానికి 6 టిప్పర్లు తలుపుల మండల వాసులు సిద్ధంగా ఉంచారు. ఇది గమనించిన స్థానిక ప్రజలు ఇసుక తరలించకుండా అడ్డుకున్నారు. ఇదిలా ఉండగా.. ప్రతి విషయానికి కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేరు చెప్పుకుంటూ కొందరు దౌర్జన్యపరులు తమ పబ్బం గడుపుతున్నారు. అస్సలు ఎమ్మెల్యే కి ఎలాంటి సమాచారం లేకుండానే అడ్డమైన పనులకు శ్రీకారం చుడుతున్న దౌర్జన్య పరులపై దృష్టి పెట్టాలని ఎమ్మెల్యేని స్థానికులు కోరుతున్నారు. సర్పంచ్ భర్త తమ మండలం నుండి ఇసుక తరలించడం సరికాదన్నారు. తమ మండలానికి ఏవైనా ప్రభుత్వ పనుల నిమిత్తం వాడుకోడానికి వినియోగించుకుంటామన్నారు. ఈ టిప్పర్లు రావడంతో పోలీసులు హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. సర్పంచ్ భర్త గట్టిగా అడ్డుకోవడంతో టిప్పర్లు వెనుదిరిగివెళ్లాయి.

బిజెపి నూతన జిల్లా అధికారిగా ప్రతినిధిగా ఎన్నికైన గజరాజుల తిరుమలేష్

టీ మీడియా , అక్టోబర్ 4, వనపర్తి బ్యూరో :



వనపర్తి జిల్లా కార్యాలయంలో నూతన జిల్లా అధికార ప్రతినిధిగా ఎన్నికైన గజరాజుల తిరుమలేష్ కి బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్ చేతుల మీదుగా నియామక పత్రం అందజేయడం జరిగింది. గతంలో ఆర్ఎస్ఎస్ ప్రాథమిక శిక్షావర్గ,ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా రెండు సార్లు, భారతీయ జనత యువమోర్చ్ 8 ఏళ్లుగా పనిచేయడం జరిగింది. గత మున్సిపల్ ఎలక్షన్లో చైర్మన్ పై గట్టి పోటీ ఇవ్వడం, పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం పార్టీ నన్ను గుర్తించి ఈ పదవి ఇవ్వడం సంతోషకరమైనది. రాబోయే మున్సిపల్ ఎలక్షన్లో 24 వ వార్డు బిజెపి జెండా ఎగరవేయడం లక్ష్యంగా పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు .

శివాలయం స్లాబ్ కు రెడీమిక్స్ సహకారం

టీ మీడియా ,అక్టోబర్ 4, పటాన్చెరు:

నియోజకవర్గంలో ని.జిన్నారం గ్రామంలో నిర్మిస్తున్న శివాలయం నిర్మాణంలో భాగంగా తన వంతు కృషి గా బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మన్ అంతి రెడ్డి అనిల్ రెడ్డి స్లాబ్ నిర్మాణం కోసం మూడు లక్షల రూపాయల రెడీమిక్స్ అందజేశారు ఆయన మాట్లాడుతూ ఆలయ నిర్మాణం కోసం తన వంతు కృషి చేసినందుకు సంతోషంగా ఉందన్నారు నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని ఆయన అన్నారు.

120 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ

టీ మీడియా ,అక్టోబర్ 4, ఖమ్మం

మున్నేరు,ఆకేరు మరియు పాలేరు నదుల ప్రవాహం వలన నష్టపోయిన ప్రజలకు సహాయం అందించే ఉద్దేశంతో ఈరోజు రంగారెడ్డి జిల్లా రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ రాఘవ రెడ్డి గారి బృందం, నేలకొండపల్లి మండలం సుర్దేపల్లి గ్రామంలో 120 మందికి నిత్యవసర సరుకులు మరియు వంట సామాగ్రినీ మరియు ఖమ్మం రూరల్ మండలం వికలాంగుల కాలనీ 200 మందికి నిత్యవసర సరుకులు మరియు వంట సామాగ్రిని కొత్తపేట రెడ్ క్రాస్ చైర్మన్ గారి బృందం అందించడం జరిగినది. జిల్లా చైర్మన్ డాక్టర్ వెలిగేటి చంద్రమోహన్, రాష్ట్ర కమిటీ సభ్యులు సాధినేని జనార్దన్ రావు వారి సహకారంతో ఈ కార్యక్రమము ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రెడ్ క్రాస్ మెంబర్స్ గజేంద్రుల నాగేశ్వరరావు, జల్లా వెంకటేశ్వర్లు, గుండ్ల వీరభద్రం, తాత రాఘవయ్య, గట్టు మోహన్ రావు,బీవీ చారీ, జి వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు. ఇలాంటి స్వచ్ఛంద సంస్థలు ఆపద సమయంలో ఆదుకున్నందుకుగాను ఆయా గ్రామస్తులు హర్షం తెలియజేసి ఆశీర్వదించినారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

- విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి

టీ మీడియా, అక్టోబర్ 4, మహానంది:

మహానంది గ్రామంలో 5 గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. మొదటి శనివారం సందర్భంగా 33%ఎజ% లైన్ పనుల నిమిత్తం,ఉదయం9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. అలాగే తిమ్మాపురం సబ్ స్టేషన్ కింద ఉన్న రైతులకు రాత్రి 12 గంటల నుంచి త్రీఫేస్ లైను ద్వారా విద్యుత్ సరఫరా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రైతులు,విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

యోగ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే

టీ మీడియా ,అక్టోబర్ 4 ,పటాన్చెరు :

డివిజన్ పరిధిలోని ముదిరాజ్ భవన్ లో తెలంగాణ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 5వ రాష్ట్రస్థాయి యోగ పోటీలను లాంచనంగా ప్రారంభించిన పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి . ప్రతి ఒక్కరి జీవితంలో యోగ భాగం కావాలని కోరారు. ప్రతిరోజు యోగ చేయడం ద్వారా మానసిక ప్రశాంతత, సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని తెలిపారు. హాజరైన పటాన్చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఫోటో గ్రాఫర్లకు అండగా ఉంటా

- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

టీ మీడియా, అక్టోబర్ 4, వనపర్తి బ్యూరో :

వనపర్తి నియోజకవర్గ పరిధిలో ఉండే ఫోటోగ్రాఫర్ల అసోసియేషన్ తరపున చేపట్టే సేవా కార్యక్రమాలు అభినందనీయమని ఫోటోగ్రాఫర్ల అభ్యున్నతికి తాను ఎల్లవేళలా సహకరిస్తానని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను ఎమ్మెల్యే శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్లందరూ వారి ఫోటో స్టూడియోలకు ఇన్సూరెన్స్ చేసుకుని ఉండాలని దాంతో ఏదైనా ప్రమాదం సంభవించిన కుటుంబాలకు ఇబ్బంది ఉండదని ఆయన సూచించారు. ఆర్థిక పరిస్థితులతో ఇబ్బందులు ఎదుర్కొనే ఫోటోగ్రాఫర్లలో అవసరం ఉన్నవారికి బ్యాంకు రుణాలు సైతం మంజూరు చేయించేందుకు తనువంతులు సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే ఫోటోగ్రాఫర్లకు భరోసా కల్పించారు. వనపర్తి నియోజకవర్గ పరిధిలోని ఫోటోగ్రాఫర్ లందరికీ కావలసిన కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు కావలసిన స్థలాన్ని సైతం సమకూర్చేందుకు ప్రయత్నిస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఫోటోగ్రాఫర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఇలాంటి క్రీడలలో ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్ పాల్గొనాలని క్రీడలు ఆడడం వలన దేహదారుఢ్యం సమకూరుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. చెడు వ్యసనాలను దరిచేరనివ్వకుండా ఉండాలని ఎవరు కూడా చెడు మార్గంలో వెళ్లి కుటుంబాలను ఇబ్బందుల్లోకి నెట్టకూడదని ఆయన ఫోటోగ్రాఫర్లకు సూచించారు. అనంతరం ఆయన క్రీడాకారులతోపాటు క్రికెట్ ఆడి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, పట్టణ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాత పూజలొ పాల్గొన్న వ్యాపార వేత్త

టీ మీడియా అక్టోబర్ 4:ఎండపల్లి:

రాజారాంపల్లి వాస్తవ్యుడు,వ్యాపార వేత్త రాజకీయ నాయకులు సంఘ రమేష్ గ్రామంలోని పాత హనుమాన్ ఆలయంలో ప్రతిష్టించిన దుర్గాదేవిని కుటుంబ సభ్యులతో సందర్శించి అమ్మవారి పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమేష్ యాదవ్ మాట్లాడుతూ మహిసాసూరిడితో జరిగిన యద్ధంలొ విజయం సాధించి, చేడుపై మంచి సాధించిన విజయాన్ని విజయ దశమిగా సూచిస్తుంది అన్నారు. అమ్మవారి ఆశీర్వాదంతో గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, రైతులకు ధన ధాన్యాలతో పంటల దిగుబడి ఇచ్చి గ్రామాన్ని కరుణకటక్షాలతో, శుభిక్షంగా ఉంచాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. అలాగే గ్రామ హనుమాన్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మొట్ట మొదటి సారిగా దుర్గాదేవి విగ్రహాన్ని ప్రతిష్టించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ప్రతిష్టాపన కార్యక్రమానికి సహకరించిన విగ్రహ దాతలు గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు పోడేటి సతీష్ గౌడ్, బొంబోయ్ సత్తయ్య,హనుమాన్ ఆలయ కమిటీ సభ్యులు,ఏలేటి చంద్రా రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఎంపీడీవోగా మహాబుబ్ దౌలా బాధ్యతలు

టీ మీడియా, అక్టోబర్ 04, మహానంది:

మహానంది మండలం నూతన ఎంపీడీవోగా యండి. మహబూబ్ దౌలా బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఈయన చాగలమర్రిలో ఎంపీడీవో గా పనిచేస్తున్న మహానంది మండలానికి బదిలీపై వచ్చారు. ఎంపీడీవోను కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అందరి సహకారంతో మండలంలో అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి అన్ని విధాలా కృషి చేస్తానని, అన్ని వర్గాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు సహకరించాలని కోరారు.

ఈఓఆర్డి గా పీ.నాగేంద్రుడు.. మహానంది మండలం ఈఓఆర్డి గా పీ.నాగేంద్రుడు బాధ్యతలు చేపట్టారు. శుక్రవారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని ఎంపీడీవో కార్యాలయంలో నూతన ఈవోఆర్డిగా బాధ్యతలు చేపట్టారు. మహానంది ఈఓఆర్డి గా పనిచేస్తున్న శివ నాగజ్యోతి నంద్యాలకు బదిలీ కాగా, సిరివెళ్లలో పనిచేస్తున్న నాగేంద్రుడు బదిలీపై మహానందికి వచ్చారు. ఈయనను ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, పంచాయతీకార్యదర్శులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

విజయవంతం అయిన రక్తదాన శిబిరం

టీ మీడియా, అక్టోబర్ 4, వనపర్తి బ్యూరో:

వనపర్తి జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా నిస్వార్థ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్త దాన శిభిరం విజయవంతం అయ్యింది. అభిమానులు, యువకులు అధిక సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేయడం అభినందనీయం. సేకరించిన రక్త నిల్వలను వనపర్తి జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ కి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

తల్లి జ్ఞాపకార్థంగా బెంచీలు ఏర్పాటు

- దయ్యాల హేమంత్

టీ మీడియా, అక్టోబర్ 4, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లాపెద్దమందడి మండలం, వెల్టూరు గ్రామానికి చెందిన దయ్యాల హేమంత్ అనే యువకుడి తల్లి డి.నాగమణి, గత సంవత్సరం రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. తన తల్లి నాగమణి జ్ఞాపకార్థంగా కాలనీ వాసులకు ఉపయోగకరంగా ఉండాలని, బెంచీలను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి ఒక్కరూ సమాజంలో సేవా గుణాన్ని అలవర్చుకోవాలని ఇలాంటి కార్యక్రమాలను యువత ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్లాలని దయ్యాల హేమంత్ అన్నారు. ఈ కార్యక్రమంలో బంధువులు, కాలనీవాసులు , శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులుగా బాధ్యతలు

టీ మీడియా, అక్టోబర్ 4, మహానంది:

మహానంది మండలంలో పంచాయతీ కార్యదర్శులుగా శుక్రవారం పలువురు బాధ్యతలు చేపట్టారు. మహానంది మండలంలోని తిమ్మాపురం పంచాయతీ సెక్రెటరీగా భాస్కర్,నందిపల్లె పంచాయతీ సెక్రెటరీగా నాగ సంజీవరావు, గోపవరం పంచాయతీ సెక్రెటరీగా ఎల్. సుహాసిని,మసీదుపురం పంచాయతీ సెక్రెటరీగా వెంకటయ్య ఆయా గ్రామ సచివాలయాల్లో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ.. ప్రజాప్రతినిధులు సహకారంతో తమ వంతు గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అనంతరం ఎంపీడీవో,ఈవోఆర్డిలను మర్యాదపూర్వకంగా కలిశారు.

అనాధ శవానికి అంత్యక్రియలు

టీ మీడియా ,అక్టోబర్ 4, పటాన్చెరు:

పట్టణంలో సమాజ సేవ పట్ల నిత్యం తమదైన శైలిలో నిర్వహిస్తున్నటువంటి ఎం డి ఆర్ ఫౌండేషన్ ఇంకో అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించారు. పటాన్చెరువు పట్టణంలో బస్టాండ్ ఆవరణలో బిక్షాటన చేస్తున్న వ్యక్తి అనారోగ్యంతో కిందపడి ఉండడాన్ని గమనించిన కొంతమంది పోలీసులకు సమాచారం అందించగా, అతని గురించి విచారించగా, అతనికి సంబంధించిన వివరాలు ఏమీ తెలియకపోవడంతో, ఎం డి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతక్రియలు నిర్వహించడం జరిగింది.

కళ్యాణానికి వెండి వస్తువులు బహుకరణ

టీ మీడియా, అక్టోబర్ 4, మహానంది:

మహానంది పుణ్యక్షేత్రంలో శ్రీ కామేశ్వరీ మహానందీశ్వరుల నిత్యకళ్యాణానికి స్వామివార్లకు అలంకరించేందుకు వెండి ఆభరణాలను దాతలు బహూకరించారు. శుక్రవారం నంద్యాలకు చెందిన వెన్నుపూస ఈశ్వర్ రెడ్డి,సంజమ్మ కుమారుడు శివపవన్ కుమార్ రెడ్డి దంపతులు రూ. లక్ష విలువచేసే, 3 వెండి కిరీటాలు అభయవరదాది, నాలగు హస్తాలను ఆలయ ఈవో నల్ల కాల్వ శ్రీనివాసరెడ్డికి భక్తితోఅందజేశారు. దాతలను వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి, తీర్థప్రసాదాలు అందజేశారు.

ఎస్టీ కమిషన్ సభ్యులు పూజలు

టీ మీడియా, అక్టోబర్ 4, మహానంది:

మహానంది పుణ్యక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ ఎస్టీ కమిషన్ నెంబర్ ఒడిత్య శంకర్ నాయక్, సిబ్బంది శు క్రవారం పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ మర్యాదలతో ఈవో నల్ల కాల్వ శ్రీనివాసరెడ్డి, ఏఈవో మధు స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్లకు అభిషేకం, కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం ఈవో శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి జ్ఞాపికను అందజేయగా, వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

దసరాకి ఊరెళ్తున్నారా జాగ్రత్త

● జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

టీ మీడియా, అక్టోబర్ 4, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ. రావుల గిరిధర్ మాట్లాడుతూ దసరా పండుగ సందర్భంగా పిల్లలకు సెలవులుండటంతో చాలా మంది తమ సొంత గ్రామాలకు కానీ ఇతర గ్రామాలకు గాని పట్టణాలకు గాని ప్రయాణాలు చేస్తూంటారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ. రావుల గిరిధర్ ప్రజలకు సూచించారు. దసరా పండుగ దృష్యా చోరీల నియంత్రణకు జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ ప్రజలకు పలు సూచనలు చేశారు.ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం. లేదాఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలి.ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలి. విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో, కారులలో పెట్టడం చేయరాదు. ద్విచక్రవాహనాలు, కారులను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి, రోడ్లపై నిలుపరాదు. బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదు, తమతోపాటే తీసుకెళ్లాలి. గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలి.విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు. ఆరుబయట వాహనాలకు హ్యాండిల్ లాక్ తో పాటు వీల్ లాక్ వేయాలి.ఇంటి తలుపులకు సెంట్రల్ లాకింగ్ సిస్టంను ఏర్పాటు చేసుకొని, వాచ్ మెన్ లేదా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం మంచిది.సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా సిసి కెమెరాలను ఇంటర్నెట్ అనుసంధానం ఉన్న మీమొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా ప్రత్యక్షంగా చూసుకునే వీలుంటుంది. ప్రజలు ఇండ్లలోనుండి బయలు దేరెముందు గ్యాస్ లివర్ తప్పని సరిగా ఆఫ్ చేయడం, షార్ట్ సర్క్యుట్ కాకుండా జాగ్రతలు పాటించాలి. ప్రజలు తమ ప్రాంతంలో గస్తీ ఏర్పాటుకు సహకరించాలి. తమ ప్రాంతం పరిధి లోని పోలీస్ స్టేషన్ అధికారి ఫోన్ నెంబర్ ఇతర అధికారుల నెంబర్ లు ప్రజలు తమ సెల్ ఫోన్ లలో ఉంచుకోవాలి. అనుమానాస్పదంగా తమ వీధుల్లో తిరిగే కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ కు గాని సంబందిత పోలీస్ అధికారులకు గాని సమాచారం ఇవ్వాలి.అలాగే వాహన ప్రయాణాలు చేస్తారు కాబట్టి జాగ్రతలు పాటించాలని రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ జాగ్రతగా వాహనాలను నడుపుతూ ప్రశాంతంగా, క్షేమంగా తమ గమ్య స్థానాలకు చేరుకొని సంతోష కరంగా పండుగను జరుపుకోవాలని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజలు పోలీసులతో సమన్వయంగా సహకరిస్తే చోరీలను నియంత్రించవచ్చు అని సంతోషకరమైన పండుగ ను ముందస్తూ జాగ్రతలతో ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు లేకుండా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ తెలిపారు.

బ్రహ్మచారిణి దుర్గాగా దర్శనం

● ఇచ్చిన శ్రీ కామేశ్వరి అమ్మవారు

టీ మీడియా, అక్టోబర్ 4, మహానంది:

మహానంది పుణ్యక్షేత్రంలో దసరా శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా రెండవ రోజున శుక్రవారం శ్రీ కామేశ్వరి అమ్మవారు బ్రహ్మచారిణి దుర్గాగా భక్తులకు దర్శనం ఇచ్చారు. క్షేత్రంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఆలయ వేద పండితులు దాతలచే స్వామివారికి విశేష రుద్రాభిషేకము, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. తదనంతరం యాగశాలలో ముందుగా గణపతి పూజ, కలశ పూజ, గణపతి హోమం, రుద్ర హోమం, చండీ హోమం నిర్వహించారు. సాయంత్రం స్వామివారి కల్యాణ మండపంలో సహస్ర దీప అలంకరణ సేవ, గ్రామోత్సవముగా సింహ వాహనంపై, బ్రహ్మచారిని దుర్గా అలంకారంలో శ్రీ కామేశ్వరి అమ్మవారు ఆలయ పురవీధులగుండా, అంగరంగ వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. తదనంతరం యాగశాలలో దాతలచే రుత్విక్కులు సహస్ర కుంకుమార్చన పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాతలు, ఆలయ అధికారులు, వేద పండితులు, తదితరులు పాల్గొన్నారు.

యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం

టీ మీడియా, అక్టోబర్ 4, వనపర్తి బ్యూరో :

కొల్లాపూర్ నియోజకవర్గం పెంట్లవెల్లి మండలం కేంద్రానికి చెందిన డి. జ్యోతి అనే మహిళ ఆపరేషన్ కోసం కొల్లాపూర్ గవర్నమెంట్ హాస్పిటల్ లో అడ్మిట్ అవడం జరిగింది. ఆమెకు వెంటనే ఏ పాజిటివ్ బ్లడ్ కావాలని నిర్ధారించగా కుటుంబ సభ్యులు యువశక్తి ఫౌండేషన్ ను ఆశ్రయించడంతో యువశక్తి ఫౌండేషన్ వనపర్తి జిల్లా చైర్మన్ సాయితేజ వెంటనే స్పందించి రెండు యూనిట్ల బ్లడ్ ని ఇప్పించడం జరిగింది. కుటుంబ సభ్యులు సాయి తేజ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.యువశక్తి ఫౌండేషన్ జిల్లా చైర్మన్ సాయి తేజ మాట్లాడుతూ రక్త దానం చేసి ఒక నిండు ప్రాణాన్ని కాపాడిన లోకేష్ ని అభినందిస్తూ, ఆరోగ్యవంతమైన యువతి యువకులందరూ కూడా రక్తదానం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువశక్తి ఫౌండేషన్ జిల్లా చైర్మన్ సాయి తేజ సాగర్, లోకేష్, మహేష్, సందీప్ పాల్గొన్నారు.

షాపింగ్ మాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

టీ మీడియా, అక్టోబర్ 4, వనపర్తి బ్యూరో :

వనపర్తి పట్టణంలోని కొత్త బస్టాండ్ దగ్గర నూతన బాలాజీ వస్త్ర మందిరం షాపింగ్ మాల్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పట్టణ కాంగ్రెస్ నాయకులు మండల నాయకులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సోషల్ మీడియా యూత్ కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

వృద్ధురాలుకు సహాయం

టీ మీడియా,అక్టోబర్ 4,గోదావరిఖని :

గోదావరిఖని బృందావని కాలనీకి చెందిన,సుగుణ నిస్సహాయ వృద్ధురాలకు వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గోదావరిఖని వన్ టౌన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న బొజ్జ సురేందర్ దంపతుల కుమారుడు బొజ్జ అరుణ్ జన్మదిన సందర్భగా శుక్రవారం వృద్ధురాలు కు చిన్నారి సహస్ర చేతుల మీదుగా 25 కేజీల బియ్యం అందించడం జరిగింది. అనంతరం వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్,డాక్టర్ సురభి శ్రీధర్ మాట్లాడారు.అరుణ్ జన్మదిన సందర్భంగా నిస్సహాయులకు సహాయం చేయాలని ఆలోచన బొజ్జ సురేంద్ర కుటుంబ సభ్యులకు రావడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.ప్రతి ఒక్కరు తమకు సంబంధించిన శుభకార్యాలు జరిగినప్పుడు నిస్సహాయులకు, నిర్భాగ్యులకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో చందనాల రాజేష్,మేకల శివ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

టీ మీడియా, అక్టోబర్ 4, వనపర్తి బ్యూటీ :

గోపాల్ పేట మండలం తాడిపర్తి గ్రామానికి చెందిన జాజాల చిన్న సాయిలు అనారోగ్యంతో మరణించడం జరిగింది. వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి 5000/- రూపాయలు ఆర్థిక సహాయంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతల చెన్నయ్య ఇవ్వడం జరిగింది. వారి కుటుంబానికి ఎప్పుడు ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జజాల ఎల్లయ్య, చెంది నరసింహ, చింతల వెంకటయ్య, చింతల సంజీవ , పుటపాకల శంకర్, వెంకటయ్య , బాలస్వామి, నిరంజన్ గౌడ్ , గోపాల్ పేట కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కావలి చంద్రశేఖర్ పాల్గొనడం జరిగింది.

నిరుద్యోగ వ్యాధిని వ్యాప్తి చేస్తోన్న బిజెపి

-లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ

టీ మీడియా, అక్టోబర్ 4,చండీగఢ్ :

హర్యానాలో బిజెపి 'నిరుద్యోగవ్యాధి'ని వ్యాప్తి చేస్తోందని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ శుక్రవారం ధ్వజమెత్తారు. బిజెపి నిరుద్యోగ వ్యాధిని వ్యాప్తి చేస్తూ హర్యానా రాష్ట్ర మూలాలను, యువత భవిష్యత్తును, భద్రతను, తీవ్ర ప్రమాదంలో పడేస్తోందని ఎక్స్‌లో పేర్కొన్నారు. నేడు హర్యానా దేశంలోనే అత్యధిక నిరుద్యోగాన్ని కలిగివున్న రాష్ట్రం అని అన్నారు. దీనికి కారణం దశాబ్దాలుగా యువతకు ఉపాధిని కల్పించే ప్రతి వ్యవస్థ వెన్నెముకను బిజెపి విచ్ఛిన్నం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. లోపభూయిష్టమైన జిఎస్‌టి, నోట్ల రద్దుతో చిన్న వ్యాపారాలను బిజెపి నాశనం చేసిందని అన్నారు. అలాగే అగ్నివీర్‌తో ఆర్మీకోసం సిద్ధమయ్యే యువత స్ఫూర్తిని దెబ్బతీస్తోందని అన్నారు.నల్ల చట్టాలతో వ్యవసాయదారుల ధైర్యాన్ని దెబ్బతీసిన బిజెపి, క్రీడాకారుల కలలను భగం చేసిందని అన్నారు. పరివార్ పెహచాన్ పత్రతో ప్రభుత్వ రిక్రూట్‌మెంట్‌ను నిలిపివేయడం ద్వారా కుటుంబాలను విచ్ఛిన్నం చేశారన్నారు. దీని ఫలితమే యువత ప్రతిభ డ్రగ్స్ బారిన పడి వృధా అవుతోందని, నిరాశ చెందిన యువత నేరాల బాట పడుతోందని అన్నారు. డుంకీలాంటి ప్రమాదాల ప్రయాణాలతో కుటుంబాలు నాశనమవుతున్నాయని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే రాష్ట్రంలో 2 లక్షల శాశ్వత ఉద్యోగాలను కల్పిస్తామని, హర్యానాను డ్రగ్ రహిత రాష్ట్రంగా మారుస్తుందని హామీ ఇచ్చారు.విజయ్ సంకల్ప్ యాత్ర సందర్భంగా హర్యానాలో కొందరు మహిళలతో మాట్లాడిన వీడియోను కూడా పోస్ట్ చేశారు. విజయ్ సంకల్ప్ యాత్ర సమయంలో కొందరు సోదరీమణులు తనకు ఆశ్రయం కల్పించారని, ప్రేమతో తమ ఇంటిలో తయారు చేసిన రోటీలను తినేందుకు ఇచ్చారని అన్నారు. రాష్ట్రం ఎదుర్కొంటున్న సంక్లిష్ట సమస్యలను కూడా వివరించారని అన్నారు.

ఘోర రోడ్డు ప్రమాదం

10 మంది కూలీలు మృతి

ముగ్గురి పరిస్థితి విషమం

టీ మీడియా ,అక్టోబర్ 4, భదోహి:

రోడ్డు ప్రమాదాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. అతివేగం, ఓవర్‌టెక్, మద్యం తాగి వాహనాలు నడపడం తదితర కారణాల వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ ప్రమాదాల్లో ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారు. తాజాగా ఉత్తరప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. భదోహిలో శుక్రవారం ట్రక్కు అదుపు తప్పి ట్రాక్టర్‌ను ఢీకొట్టింది. వేగంగా వస్తున్న లారీ అదుపు తప్పి ట్రాక్టర్‌ను వెనుక నుంచి ఢీకొట్టడంతో ట్రాక్టర్ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో 10 మందికి పైగా కూలీలు మృతి చెందగా, ముగ్గురు కూలీలు గాయపడ్డారు. వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.భదోహిలోని మహారాజ్‌గంజ్, మీర్జాపూర్‌లోని కట్కా సరిహద్దు సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. ట్రాక్టర్‌లో చాలా మంది కూలీలు వెళ్తున్నారు. ఇంతలో వెనుక నుంచి వేగంగా లారీ ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది.ప్రమాదం జరుగగానే ఒక్కసారిగా అరుపులతో దద్దరిల్లింది. దీంతో చుట్టుపక్కల వారు అక్కడికి చేరుకుని వారిని బయటకు తీశారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్నప్పుడు, స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. గాయపడ్డ వారికి ప్రాథమిక చికిత్స నిమిత్తం మెరుగైన వైద్యం కోసం వారణాసిలోని ట్రామా సెంటర్‌కు తరలించారు. ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

రోడ్డు ప్రమాదాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. అతివేగం, ఓవర్‌టెక్, మద్యం తాగి వాహనాలు నడపడం తదితర కారణాల వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ ప్రమాదాల్లో ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారు. తాజాగా ఉత్తరప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. భదోహిలో శుక్రవారం ట్రక్కు అదుపు తప్పి ట్రాక్టర్‌ను ఢీకొట్టింది. వేగంగా వస్తున్న లారీ అదుపు తప్పి ట్రాక్టర్‌ను వెనుక నుంచి ఢీకొట్టడంతో ట్రాక్టర్ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో 10 మందికి పైగా కూలీలు మృతి చెందగా, ముగ్గురు కూలీలు గాయపడ్డారు. వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.భదోహిలోని మహారాజ్‌గంజ్, మీర్జాపూర్‌లోని కట్కా సరిహద్దు సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. ట్రాక్టర్‌లో చాలా మంది కూలీలు వెళ్తున్నారు. ఇంతలో వెనుక నుంచి వేగంగా లారీ ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది.ప్రమాదం జరుగగానే ఒక్కసారిగా అరుపులతో దద్దరిల్లింది. దీంతో చుట్టుపక్కల వారు అక్కడికి చేరుకుని వారిని బయటకు తీశారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్నప్పుడు, స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. గాయపడ్డ వారికి ప్రాథమిక చికిత్స నిమిత్తం మెరుగైన వైద్యం కోసం వారణాసిలోని ట్రామా సెంటర్‌కు తరలించారు. ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

మార్కింగ్ చేయండి...కూల్చేసుకుంటాం

● రేవంత్‌కు కెవిపి లేఖ

టీ మీడియా, అక్టోబర్ 4,హైదరాబాద్ :

తమ ఫామ్ హౌస్ ఎఫ్‌టీఎల్ పరిధిలో లేదా బఫర్ జోన్‌లో లేదని, అలా ఉంటే కనుక తన కుటుంబ సభ్యులే సొంత ఖర్చులతో కూల్చేస్తారని మాజీ రాజ్యసభ సభ్యుడు కేవీపీ రామచంద్రరావు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. కాంగ్రెస్ పార్టీ కోసం దశాబ్దాల పాటు చిత్తశుద్ధితో పని చేశానని, ఈ విషయాన్ని ఈ రోజు ఓ కాంగ్రెస్ ముఖ్యమంత్రికి చెప్పవలసి రావడం బాధాకరమేనని, కానీ తప్పదం లేదన్నారు. ఐదు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో నిబద్ధత కలిగిన కార్యకర్తగా కొనసాగుతున్నానని, కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకునే ప్రతి కార్యక్రమాన్ని లేదా పథకాన్ని త్రికరణశుద్ధిగా సమర్థిస్తానన్నారు. వాటి అమలుకు శాయశక్తులా కృషి చేస్తానన్నారు.వైఎస్ హయాంలోనే మూసీ ప్రక్షాళన ప్రాజెక్టుపై దృష్టి సారించామని గుర్తు చేశారు. 2005లో సేవ్ మూసీ పేరుతో ఓ పథకాన్ని కూడా వైఎస్ చేతులమీదుగా ప్రారంభించామన్నారు. వైఎస్ హయాంలో ఎన్నో సంక్షేమ పథకాలు, ప్రాజెక్టులు చేపట్టినట్లు చెప్పారు. మూసీ ప్రక్షాళనకు భారీగా నిధులు అవసరమని భావించిన నాటి కాంగ్రెస్ ప్రభుత్వం దానిపై ముందుకు వెళ్లలేకపోయిందన్నారు.కూల్చివేతల విషయంలో కాంగ్రెస్ పార్టీ నేతగా తనకు ఎలాంటి మినహాయింపులు వద్దన్నారు. సాధారణ పౌరుడి విషయంలో చట్టంలో ఎలా వ్యవహరిస్తుందో అలాగే వ్యవహరిస్తే చాలన్నారు. పేదలకు నష్టం జరగకుండా చేపట్టే కార్యక్రమాలకు తాను మద్దతిస్తానన్నారు. మూసీ విషయంలో ప్రతిపక్షాలది మొసలి కన్నీరేనని, ఈ విషయం ప్రజలకూ తెలుసునన్నారు. మీ ఆశయాలను దెబ్బతీసే కొంతమంది ప్రయత్నాలను తాను ఖండిస్తున్నానని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి పేర్కొన్నారు.తమ ఫామ్ హౌస్ బఫర్ జోన్ లేదా ఎఫ్‌టీఎల్ పరిధిలో లేదన్నారు. అలా ఉంటే కనుక ప్రభుత్వానికి భారం కాకుండా 48 గంటల్లో సొంత ఖర్చుతో కూల్చివేయిస్తామని స్పష్టం చేశారు. అయితే కూల్చివేతల కోసం మార్కింగ్ ప్రక్రియ పారదర్శకంగా జరగాలని ఆ లేఖలో పేర్కొన్నారు. మార్కింగ్ చేసే సమయం, తేదీ ముందే ప్రకటిస్తే తనపై పదేపదే ఆరోపణలు చేసే ప్రతిపక్ష నాయకులు, వారి అనుకూల మీడియా తీరిక చేసుకొని వచ్చి ఈ ప్రక్రియను వీక్షించే అవకాశం ఉంటుందన్నారు. పారదర్శకత కోసం ఇది తన సూచన మాత్రమే అన్నారు.

పవన్ కల్యాణ్ వ్యాఖ్యలను తిప్పికొట్టిన డిఎంకె

టీ మీడియా, అక్టోబర్ 4, న్యూఢిల్లీ :

తమిళనాడు డిప్యూటీ సిఎం ఉదయనిధి స్టాలిన్‌పై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ వ్యాఖ్యలను డిఎంకె తిప్పికొట్టింది. తమ పార్టీ ఏ మతం గురించి, ప్రత్యేకంగా హిందూ మతం గురించి ఎటువంటి వ్యాఖ్యలు చేయలేదని డిఎంకె అధికార ప్రతినిధి డా.సయ్యద్ హఫీజుల్లా శుక్రవారం పేర్కొన్నారు. కానీ కులం పేరుతో జరిగే దౌర్జన్యాలు, అంటరానితనం, కుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా మాట్లాడటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.పవన్ కల్యాణ్, చంద్రబాబు నాయుడు, వారి పార్టీలు టిడిపి, జనసేన, ఆ పార్టీల మిత్రపక్షమైన బిజెపి హిందూ మతం మరియు మానవత్వానికి నిజమైన శత్రువులు" అని ధ్వజమెత్తారు. పవన్ కల్యాణ్, బిజెపి, టిడిపిలు తమ రాజకీయ ప్రయోజనాల కోసం హిందూ దేవతలు, మతాన్ని వాడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారే అసలైన శత్రువులు, పవన్ కల్యాణ్ ప్రకటన ఉద్దేశం%%% వారి విధానాల వల్ల ప్రభావితమైన కోట్లాది మంది ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నమే అని అన్నారు.అంబేద్కర్, జ్యోతిరావ్‌పూలే, పెరియార్ మరియు ఇతర ద్రావిడ ఉద్యమ కారుల కులం, అంటరానితనంపై చేపట్టిన పోరాటమే తమ పార్టీ వైఖరి అని అన్నారు. మీరు ఏవిధంగా ప్రచారం చేసినా, ఏమనుకున్నా.. డిఎంకె మాత్రం కులం, అంటరానితనం పద్ధతులను వ్యతిరేకిస్తూనే ఉంటుందని స్పష్టం చేశారు.పవన్ వ్యాఖ్యలపై ఉదయనిధి స్టాలిన్ ' వేచి చూద్దాం ' అంటూ సంక్షిప్తంగా సమాధానమిచ్చారు.గురువారం తిరుపతి బాలాజీ కాలనీలో జరిగిన వారాహి సభలో వారాహి డిక్లరేషన్‌ను ప్రకటించారు. ఈ సందర్భంగా సనాతన ధర్మంపై పవన్‌కల్యాణ్ ప్రసంగించారు. "సనాతన ధర్మం వైరస్ వంటిది, దాన్ని నిర్మూలించాల్సిందేనని చెప్పవద్దు. ఈ వ్యాఖ్యలు చేసిన వారికి చెప్పండి.. సనాతన ధర్మాన్ని తుడిచిపెట్టలేరు. ఒకవేళ ఎవరైనా ప్రయత్నిస్తే.. వారే తుడిచిపెట్టుకుపోతారు" అని పరోక్షంగా ఉదయనిధి స్టాలిన్, డిఎంకెను బహిరంగంగా హెచ్చరించారు.సనాతన ధర్మం కరోనా, మలేరియా, డెంగ్యూ వైరస్ వంటిదని, దానిని పూర్తిగా నిర్మూలించాల్సిందేనని గతేడాది అక్టోబర్‌లో ఉదయనిధది స్టాలిన్ ఓ కార్యక్రమంలో వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే.

సిబిఐ పర్యవేక్షణలో సిట్ విచారణ

-సుప్రీంకోర్టు ఆదేశం

టీ మీడియా, అక్టోబర్ 4, న్యూఢిల్లీ : తిరుమల తిరుపతి దేవస్థానంలోని లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగించారనే ఆరోపణలపై సుప్రీంకోర్టు స్పందించింది. ఈ ఆరోపణలపై దర్యాప్తునకు సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ) పర్యవేక్షణలో కొత్త స్వతంత్ర ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారణకు సుప్రీంకోర్టు శుక్రవారం ఆదేశించింది. ఈ కొత్త సిట్ బృందంలో ఇద్దరు సిబిఐ అధికారులు, ఇద్దరు ఆంధ్రప్రదేశ్ పోలీసులు అధికారులు ఉంటారు. అలాగే ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఎఐ)కు చెందిన సీనియర్ అధికారి ఒకరు ఉంటారని బిఆర్ గవాయ్, కెవి విశ్వనాథ్‌తలతో కూడిన బెంచ్ తెలిపింది. కాగా, 'సిబిఐ డైరెక్టర్ పర్యవేక్షణలో దర్యాప్తు జరగడం సముచితం. కొత్త సిట్ బృందంలో సిబిఐ డైరెక్టర్ నామినేట్ చేసిన ఇద్దరు సిబిఐ అధికారులు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నామినేట్ చేసే ఇద్దరు పోలీసులు అధికారులు, ఎఫ్ఎస్ఎస్ఐ చైర్‌పర్సన్ నామినేట్ చేసే ఓ సీనియార్ అధికారి ఉంటారని సుప్రీంకోర్టు బెంచ్ తెలిపింది. ఈ పిటిషన్‌లో ఆరోపణలు, ప్రత్యారోపణల జోలికి వెళ్లలేదని ధర్మాసనం స్పష్టం చేసింది. కోర్టును రాజకీయ రణరంగంగా ఉపయోగించుకోవడానికి మేము అనుమతించబోం. అయితే. కోట్లాది మంది ప్రజల మనోభావాలను నివృత్తి చేయడానికి స్వతంత్ర సిట్ ద్వారా దర్యాప్తు నిర్వహించాలని మేము అభిప్రాయపడ్డాం. అందుకే కొత్త సిట్ ద్వారా దర్యాప్తునకు ఆదేశిస్తున్నాం అని సుప్రీంకోర్టు ధర్మాసనం తెలిపింది. సెప్టెంబర్ 30న ఈ కేసును సుప్రీంకోర్టు విచారించింది. రాష్ట్ర ప్రభుత్వ ఆరోపణలపై దర్యాప్తును స్వతంత్ర ఏజెన్సీకి బదిలీ చేయాలా? అని కేంద్రం తరపున వాదిస్తున్న సొలిసిటర్ జనరల్ తుషాను మెహతాను సుప్రీంకోర్టు కోరింది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు శుక్రవారం విచారణను కొత్త సిట్‌కి అప్పగించింది. దీనిపై 'నేను సమస్యను పరిశీలించాను. ఒక విషయం చాలా స్పష్టంగా ఉంది. ఈ ఆరోపణలో వాస్తవం ఉన్నట్లయితే అది ఆమోదయోగ్యం కాదు. భక్తులు ప్రపంచమంతటా ఉన్నారు. ఆహార భద్రతా చట్టం కూడా ఇందులో ఇమిడి ఉంది. ఇందులో సిట్ సభ్యులకు వ్యతిరేకంగా నేను ఏమీ కనుగొనలేదు. వారు ఈ పని చేయడానికి పూర్తి సమర్థులు. అర్హులు కూడా. ఈ విషయంపై సిట్ సభ్యుల కంటే కేంద్ర ప్రభుత్వ పోలీసు బలగాలకు చెందిన సీనియర్ అధికారిని పర్యవేక్షనించనివ్వండి. అలా చేసినట్లయితే.. అఖిల భారత దృక్పథం ఉంటుంది. అది దర్యాప్తుపై విశ్వాసం కలిగిస్తుంది' అని తుషార్ మెహతా ధర్మాసనానికి తెలిపారు.

టి- మీడియా న్యూస్ ఏజెన్సీ & మీడియా కన్సల్టెన్సీ
GST IN - 36FDKPS 1308PZX
అన్ని పార్టీలు వారికి రాజకీయ ఉపన్యాస పాయింట్స్
- ప్రత్యేక (డిజిటల్, ప్రింట్) సంచికలు
- సోషల్ మీడియా సర్వీసెస్
- పత్రికలకు వార్తలు, స్టోరీలు
- అన్నిరకాల యాడ్స్ డిజైనింగ్
MEDIA
tmedia.net.in, epaper.tmedia.net.in, News Agency & Media Consultancy, Youtube Channel, Facebook, Instagram, Twitter
ప్రెస్‌మీట్ ఏర్పాటు, ప్రెస్‌నోట్లు తయారీ, ప్రత్యేక దిన పత్రిక డిజిటల్ ఎడిషన్‌లు కోసం
దేశంలో ఎక్కడి వారు అయిన సంప్రదించండి :
8919710365 కు కాల్ చేయండి